మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

డ్రగ్స్ వినియోగంపై నిఘా ఉంచాలి

- మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పించాలి : అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: జిల్లాలో జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల్లో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరం లో ఏర్పాటు మాదక ద్రవ్యాల, సైకోట్రోపిక్ పదార్థాల నియంత్రణ పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాంటీ డ్రగ్ కమిటీ ప్రతి కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, కళాశాలలో ఎవరైనా డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం ,రవాణా ఉంటే వారిని గుర్తించాలని అన్నారుఎస్.వి.ఎస్.మెడికల్ కళాశాల, ప్రభుత్వ మెడికల్ కళాశాల లో మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గంజాయి సాగు చేయకుండా ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ మాదక ద్రవ్యాల రవాణా, వినియోగం పై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, పాన్‌షాప్‌లపై దృష్టి పెట్టాలని అన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీ లు నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్.పి.రాములు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ్ భాస్కర్ రెడ్డి, డిప్యూటీ వైద్య ఆరోగ్యశాఖ అధికారి శశికాంత్, ఏ.ఎం.ఓ దుంకుడు శ్రీనివాస్, అటవీ శాఖ, కలశాలల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

హరహర మహాదేవ

- ప్రతిప్రాణి ఉపవాసం చేసే పుణ్య దినం
- నేడు మహా శివరాత్రి పర్వదినం
- ఉత్సవాలకు ముస్తాబైన శైవ క్షేత్రాలు
- భక్తుల జాగరణకు ఏర్పాట్లు
- మార్మోగనున్న శివనామస్మరణ

భూత్పూర్, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త : జగత్తుకు సర్వజగద్రక్షకుడు, సృష్టి, స్థితి, లయకారుడైన పరమేష్ఠి పరమశివుడు భూలోకంలో లింగరూపంలో అవతరించిన పరమ పవిత్రమైన రోజు నేడు. ఫల్గుణ మాసం కృష్ణపక్షం చతుర్థశి రోజున అర్ధరాత్రి పరమేశ్వరుడు లింగరూపం లో వెలిశాడని పురాణాలు చెబుతున్నాయి. ఈ రోజునే మహాశివరాత్రిగా భక్తులు ఏంతో భక్తి శ్రద్ధలతో జరుపు తారు. సృష్టికర్త శివుడు ఉద్భ వించిన మహాశివరాత్రి రోజున సృష్టిలోని ప్రతి ప్రాణి అంటే చీమ మొదలు కరి(ఏనుగు) వరకు ప్రతిప్రాణి ఆ పరమేష్ఠి కృపకు పాత్రులయ్యేందుకు నిష్ఠాగరిష్టలతో ఉపవాసం చేస్తారు. మహాశివరాత్రి రోజున పెందలాడనే లేచి తలంటూ స్నానమాచరించి రోజంతా ఉపవాసం ఉంటూ "ఓం నమః శివాయ " అంటూ శివపంచాక్ష రిని జపిస్తూ సాయంకాలం వరకు శివనామస్మరణలో కాలాన్ని గడుపుతూ సాయం వేళ శివాలయాలకు వెళ్లి భక్తి తో శివలింగాభిషేకాలు చేస్తారు. ఉదయం నుంచి పచ్చి మంచినీళ్లు ముట్టని భక్తులు శివాలయాల్లో తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తారు. ఇళ్లల్లో శివనామస్మరణలతో మహాశివరాత్రి రోజున జాగరణలు చేస్తారు. మరుసటి రోజున నైవేద్యంతో శివుడిని అభిషేకించి ఉపవాసం విరమిస్తారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో.. మహా శివరాత్రి సందర్భంగా శివాలయాలకు భక్తుల తాకిడి మరి ఎక్కువగా ఉంటుంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అలంపూర్ జోగులాంబ, ఉమా మహేశ్వరం, భౌరాపురం, మల్లెల తీర్థం, లొద్ది మల్లయ్య క్షేత్రం, సలేశ్వరం, సోమశిల, నంది వడ్డేమాన్, నదీఅగ్రహారం, కమ్మెర, కందూర్, బుద్దారం, వీరన్నపేట, రాయికల్, మీనాంబురం మొదలైన ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఇక్కడ మహాశివ రాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. మహాశివరాత్రి సందర్భంగా ఆలయాలను ముస్తాబు చేశారు.

పండ్ల ధరలకు రెక్కలు.. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు శివనామస్మరణలో ఉంటూ ఉపవాసం చేస్తారు. పండ్లు ఫలహారం తప్పా ఇతర ఆహార పదార్థాలు ఏమీ తీసుకోరు. ఈక్రమంలో పండ్లను ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేస్తుంటారు. ఇదే అదనుగా భావించిన పండ్ల వ్యాపారులు ధరలు అమాంతం పెంచేశారు. కిలో మీద పుచ్చకాయ పండ్లు కిలో రూ.30-40, అరటి పండ్లు డజను రూ.60-70, ద్రాక్ష పండ్లు కిలో రూ.120-140వరకు విక్రయిస్తున్నారు. ప్రధానంగా ఉపవాసం చేసే వారు తినే పండ్ల ధరలకు రెక్కలు వచ్చాయని చెప్పవచ్చు. ఆపిల్, అంగూరు, కర్జూరం పండ్ల ధరలతోపాటు మరోవైపు కూరగాయల ధరలు కూడా అమాంతం పెంచేశారు. పండుగ కావడంతో చేసేదేమీ లేక ధరలు పెంచినా కొనక తప్పలేదని వినియోగదారులు అంటున్నారు.

యువత ఉపాధి కోసం నైపుణ్యాభివృద్ధి

ప్రణాళిక రూపొందించాలి

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ సంతోష్, అధికారులు

గద్వాల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వృత్తి నైపుణ్య అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యువతకు శిక్షణ ఇచ్చి, వారికి ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు ఆసక్తి ఉన్న రంగాలను గుర్తించి, ఆ రంగాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్లు అందిస్తున్న కోర్సుల వివరాలను సేకరించి, ఒక వారంలో నివేదిక సమర్పించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారికి ఆదేశించారు. యువత ఏయే నైపుణ్యాలపై ఆసక్తి కలిగి ఉన్నారో గుర్తించి వారి జాబితా సిద్ధం చేయాలని డీఆర్డీఓకు ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుత అవసరాలను దృష్టిలో పెట్టుకొని డిమాండ్ ఉన్న కోర్సులను ఎంపిక చేయాలాని, సంబంధిత అన్ని శాఖలు తమ పరిధిలో ఆసక్తి ఉన్న అభ్యర్థులను గుర్తించి, వారికి తగిన శిక్షణా కార్యక్రమాలను రూపొందించాలని ఆదేశించారు. యువతకు ఉపాధి అవకాశాలను విస్తృతంగా అందించేందుకు నైపుణ్య శిక్షణ కీలకమని, అందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక, జి.యం ఇండస్ట్రీస్ రామ లింగేశ్వర్ గౌడ్, ఎల్డియం అయ్యప్పు రెడ్డి, బీసి సంక్షేమ అధికారి రమేష్ బాబు, లేబర్ సహాయ సంచాలకులు మహేష్, వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, ఎస్సీ సంక్షేమ అధికారి సరోజ, ఐటిఐ వైస్ ప్రిసిప్సల్ కలీం, మెప్మా అధికారులు, ఎన్.జి.ఓలు తదితరులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లపై ఏమాత్రం

నిర్లక్ష్యం వహించరాదు : కలెక్టర్

టాక్స్ వసూలు చేస్తున్న తీరును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

వనపర్తిటౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి, నల్ల పన్నుల వసూళ్లపై ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని, వేగంగా లక్ష్యాలను సాధించాలని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో జంగిడిపురం ప్రాంతంలో పర్యటించిన కలెక్టర్, మున్సిపాలిటీ సిబ్బంది టాక్స్ వసూలు చేస్తున్న తీరును పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రాపర్టీ, నల్లా పన్నుల వసూళ్ల వేగం పెంచాలని, ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించడానికి వీల్లేదని సూచించారు. బ్లాక్‌లవారీగా పన్నువసుల కోసం నియమించిన సిబ్బందికి పకడ్బందీగా శిక్షణ ఇచ్చి వేగంగా పన్నులు వసూలు అయ్యేలా చూడాలని ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పన్నుల వసూళ్లపై పనిచేయాలన్నారు. బిల్‌కలెక్టర్లు, సిబ్బంది ఉదయం 7గంటలకు పురపాలక కార్యాలయంలో హాజరు వేసి క్షేత్రస్థాయిలో విధులకు హాజరై పన్నుల వసూలు మొదలు పెట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో పన్ను వసూళ్ల కోసం వెళ్లే సిబ్బంది వద్ద తప్పనిసరిగా అత్యధిక బకాయిలు ఉన్న వారి జాబితా ఉండాలని సూచించారు. పేమెంట్స్ ఏ విధంగా తీసుకోవాలన్న విషయంపై వారికి అవగాహన కల్పించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. బకాయిలు ఉన్నవారికి నోటీసులు పంపించాలని పోస్ట్‌ద్వారా, డోర్‌టుడోర్ వెళ్లినప్పుడు కూడా నోటీసులు జారీచేయాలని కలెక్టర్ ఆదేశించారు. బల్క్‌మెసేజ్‌ల ద్వారా కూడా బకాయిదారులకు పన్ను చెల్లింపుపై సందేశాలను పంపించాలని సూచించారు. అదేవిధంగా, అన్నిబ్లాక్లలో పన్ను వసుళ్ళకై ప్రత్యేక క్యాంపులు కూడా ఏర్పాటుచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందిని పనితీరును సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని చెప్పారు. ఇక పురపాలకపరిధిలో నల్లచెరువుట్యాంక్ బండ్ సుందరీకరణ, అభివృద్ధిపనులకోసం వేగంగా టెండర్లను పిలిచి గ్రౌండింగ్ స్టార్ట్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకి ఆదేశించారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, మున్సిపల్ కమిషనర్‌వెంకటేష్, ఇతర పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజులుగా

మట్టి, బురదలోనే..

మీడియాలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్, చిత్రంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు కోమటిరెడ్డి, జూపల్లి

- భారమంతా భగవంతుడి పైనే..
- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ఉత్కంఠ
- 15అడుగులు ఎత్తులో పేరుకున్న బురద
- అత్యంత క్లిష్టతరంగా మారిన రెస్క్యూ ఆపరేషన్
- రంగంలో ర్యాట్ హోల్ మైనర్స్ బృందం
- సహాయక కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, జూపల్లి
- ఎప్పటికప్పుడు వివరాలు ఆరా తీస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరిగి నేటికీ మూడు రోజులు గడుస్తున్నా కనీసం జాడ తెలియక పోవడం మరింత ఆందోళనకు గురి చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర బలగాలు, ఇతర సాంకేతిక నిపుణులు, అత్యంత క్లిష్టపరిస్థితుల్లో సహాయక చర్యల్లో పాల్గొంటున్నా సొరంగంలో చిక్కుకున్న వారి ఆచకీ కానరాకపోవడం దిక్కుతోచని పరిస్థితి నెలకొన్నది. సిబ్బంది కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకొని బోరున విలపిస్తుంటే వారిని ఆపడం ఎవరి తరం కాదు లేదు. ఏంకాదు.. క్షేమంగా తిరిగొస్తామరి గంబీరంగా చెబుతూ దేవుడి పైనే భారం వేస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా దోమల పెంట ఎస్ఎల్‌బిసి టన్నల్‌లో చిక్కుకున్న 8 మంది సిబ్బందిని రక్షించేందుకు రెస్క్యూ బృందాలు చర్యలు మరింత వేగవంతం చేశారు. రంగంలోకి ర్యాట్ హోల్ మైనర్స్ బృందాలు దిగాయి. 13.50కిలోమీటర్ వద్ద టీబీఎం ఉండగా అక్కడికి వెళ్లేందుకు రెస్క్యూ బృందాలు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. అయితే అక్కడి నుంచి ఎయిర్ పైప్‌లైన్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసం కావడంతో ఆక్సిజన్ తీసుకోవడానాకి ఇబ్బందిగా మారింది. కన్వేయర్ బెల్ట్‌కు చేపట్టిన మరమ్మతుల పనులు బుధవారం సాయంత్రం వరకు పూర్తయ్యే అవకాశం ఉందని, మరో వైపు నుంచి ర్యాట్ హోల్ మైనర్స్ బృందాలు రంగంలోకి దిగడంతో సహాయక చర్యల్లో మరింత వేగం పుంజుకున్నది. మంగళవారం ఉదయం సొరంగంలో చిక్కుకున్న సిబ్బంది ఫోన్లు రింగ్ అవడంతో అధికారులు కొంత మేరకు ఊపిరి పీల్చుకున్నా ఎవరూ స్పందించకపోవడంతో కొంద ఆందోళనకర పరిస్థితి నెలకొన్నది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, జూపల్లి కృష్ణా రావు సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించారు.

అత్యున్నత పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నా..: డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు

శ్రీశైలం ఎడమకాలువ నిర్మాణపనుల్లో జరిగిన ప్రమాద సంఘటనలు చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా తీసుకురావడానికి దేశంలో అందుబాటులో ఉన్న అత్యున్నత పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలోని మంత్రులబృందం మంగళవారం ఎస్ఎల్‌బిసి ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించి సహాయ కార్యక్రమాలను స్వయంగా అంచనా వేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి ప్రాజెక్ట్ స్థలంలోని జేపి కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి సహాయ కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రమాద సంఘటన జరిగిన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి అర్వింద్ కుమార్ తోసహా సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ, ఈ సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్న -మిగతా4లో..

సహాయ చర్యల్లో ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు

సామాజిక తనిఖీలో గుర్తించిన అక్రమాలు

రికవరీ పెనాల్టీలపై దృష్టి సారించాలి

ఉపాధి హామీ కూలీల జాబ్ కార్డు దరఖాస్తు నుండి పనుల పురోగతి గ్రౌండింగ్ వరకు క్షుణ్ణంగా పరిశీలన : జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్

ఉపాధి హామీ పనుల వివరాలు పురోగతిపై కంప్యూటర్లో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్

ఇటిక్యాల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పనులను నిర్దేశించిన లక్ష్యాల మేరకు పారదర్శకంగా చేపట్టి పూర్తిచేయాలని అలాగే ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులపై పూర్తిస్థాయిలో కూలీలకు పనులు కల్పించి అందులో పురోగతి సాధించాలని అదే విధంగా సామాజిక తనిఖీలో బయటపడ్డ అక్రమాలను గుర్తించగా వాటిపై రికవరీ పెనాల్టీలపై దృష్టి పెట్టాలని జిల్లాకలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇటిక్యాల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని కలెక్టర్ స్థానిక సంస్థల జిల్లాఅదనపు కలెక్టర్ నర్సింగ్‌రావుతో కలిసి సందర్శించారు. ఇప్పటివ రకు ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల వివరా లను కంప్యూటర్‌లో నమోదు చేసిన వివరాల వారీగా పరిశీలించారు. గ్రామపంచాయతీ నుండి ఉపాధిహామీ పథకం కింద చేపట్టే పనుల వివరాలు వాటి తీర్మానాలను మొదలుకొని పనుల ఎస్టిమేట్‌లు జాబ్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న కూలీలు అలాగే వారికి వందరోజుల పాటు కూలి పనులు కల్పించే తీరు ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనుల పురోగతి వాటి చెల్లింపులు వరకు కంప్యూటర్ ద్వారా ఆన్లైన్లో నమోదైన పనుల వివరాలు కూలీల వివరాలు టెక్నికల్ ఆసిస్టెంట్ల నుండి ఎంపీడీవో వరకు ఉపాధి హామీ పనుల నమోదు వివరాలను క్షుణ్ణంగా కలెక్టర్ కంప్యూటర్ కంప్యూటర్ ద్వారా పరిశీలించారు. అదేవిధంగా వర్క్ ఐడి పని ప్రదేశం కూలీల ద్వారా పనులు -మిగతా4లో..

కన్నుల పండుగగా శ్రీలక్ష్మి పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణం

- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య వైభవోపేతంగా కళ్యాణోత్సవం

స్వామి వారి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మి పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం రాత్రి కన్నుల పండుగగా వేలాది మంది భక్తులు సమక్షంలో వేద పండితులు మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల మధ్య శ్రీ లక్ష్మి పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణం వైభవోపేతంగా అత్యంత రమణీయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి హాజరై ముందుగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సంప్రదాయ దుస్తులు పంచ కట్టులో కళ్యాణోత్సవానికి హాజరై అందరిని ఆశ్చర్య పర్చారు. ఉత్సవ విగ్రహాలను దాండియా నృత్యాలతో కళ్యాణం ప్రాంగణంలోకి వేద పండితులు మంత్రోచ్ఛారణలతో నారాయణ మూర్తి పండితులు పెళ్లి, హిందూ సాంప్రదాయం, కళ్యాణ కార్యక్రమంలో ఉన్న ఘట్టాల గురించి భార్యభర్తల అనుబంధ, ప్రస్తుతం యువత అనుసరిస్తున్న విధానంపై అవగాహన కల్పించారు. అనంతరం స్వామి వారి కళ్యాణం కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు లక్కీ డ్రా స్కీంలో మాజీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోవిందు సుధాకర్ దంపతులు అవకాశం దక్కింది. వారిని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి - మిగతా4లో..

వనపర్తి జిల్లా ఆస్పత్రికి మహర్దశ

500 పడకల ఆసుపత్రి నిర్మాణానికి అంగీకరించిన ఆరోగ్యశాఖ మంత్రి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : వనపర్తి జిల్లా ఆసుపత్రికి మహర్దశ రాబోతుందని, 500 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రాష్ట్ర వైద్య శాఖ మంత్రి అంగీకరించారని వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మార్చి 2వ తేదీన ముఖ్యమంత్రి తో కలిసి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

పునరావాసం ఏర్పాట్లు వేగవంతం చేయాలి

- కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశం
- ఉదండాపూర్ రిజర్వాయర్ పునరావాసంపై సమీక్ష

మహబూబ్‌నగర్‌బ్యూరో, ఫిబ్రవరి 25, ప్రభాతావార్త: ఉదండపూర్ రిజర్వాయర్ నిర్మాణం కారణంగా భూములు కోల్పోయిన నిర్వాసితులకు పునరావాస కల్పన పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు పునరావాస కేంద్రాల్లో ఆయా శాఖల తరఫున మౌలిక వసతులు, అభివృద్ధి చేయుటకు పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, అర్.డి. ఓ నవీన్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

మూసాపేట్, ఫిబ్రవరి25 ప్రభాతవార్త: మండలంలోని మూసాపేట పోలీస్ స్టేషన్‌లో కేసులకు సంబంధించిన వివరాలపై ఆరా తీశారు. త్వరితగతిన కేసులను చేదించడంతో పాటు నేరస్థులకు శిక్షపడేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కేసుల పురోగతిలో సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రస్తుతం నీటిపారుదలశాఖ భవనంలో పోలీస్‌స్టేషన్ కొనసాగుతున్నందున కొత్త భవనం ఏర్పాటు కోసం సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ సిఐ రామకృష్ణ ఎస్సై ఎం.వేణు మూసాపేట పోలీస్ స్టేషన్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కార్పొరేషన్‌కు మరిన్ని నిధులు కేటాయించండి

- సీఎం రేవంత్‌రెడ్డిని కోరిన మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్

సీఎంను కలిసిన ఒబేదుల్లా కొత్వాల్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 25, ప్రభాతార్త: తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డెవలప్‌మెంట్‌కార్పొరేషన్‌కు మరిన్ని నిధులు కేటాయించాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ ము ఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కోరారు. మంగళవారం ఆయన సీఎంను మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకొరకు చేపట్టవలసిన పలు పనులు, వివిధ అంశాలపై చర్చించారు. కార్పొరేషన్‌కు నిధులు కేటాయించిన సందర్భంగా సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదనంగా మరికొంత బడ్జెట్ విడుదల చేయాలని కోరారు. ఆయనవెంట నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి పాల్గొన్నారు .

మార్చి 2న వనపర్తికి రానున్న ముఖ్యమంత్రి

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: వచ్చేనెల మార్చి 2వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి నియోజకవర్గానికి రానున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడిమేఘారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తిలో పెద్దఎత్తున అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,భూమిపూజలు చేసేందుకు రాష్ట్రముఖ్యమంత్రి వస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రాకతో వనపర్తిలో దాదాపు 1000 కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరగనున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్యమంత్రి రాక సందర్భంగా వనపర్తిలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలను వారు ముఖ్యమంత్రికి అందజేశారు.

పాఠశాల మీదుగా విద్యుత్ లైన్

ఆందోళన చెందుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

సబ్ స్టేషన్ నుంచి పాఠశాల మీదుగా వెళ్లిన ఎల్.టి.లైన్

ఉప్పునుంతల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మీదుగా వివిధ గ్రామాలకు విద్యుత్తు లైన్లు వెళ్లడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉప్పునుంతల సబ్ స్టేషన్ నుంచి మెయిన్ లైన్ (ఎల్‌టి లైన్) ఉండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని నిత్యం విద్యుత్ లైన్ చూసి విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. విద్యుత్తు (ఎల్.టి.లైన్) పాఠశాల మీదుగా వెళ్ళడంతో ఎప్పుడైనా జరగరాని సంఘటన చోటు చేసుకుంటే ప్రమాదం తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు చొరవ తీసుకొని పాఠశాల మీదుగా ఎల్.టి.లైన్ వెళ్లకుండా పాఠశాల ప్రహరీ గోడ పరిసర ప్రాంతం గుండా తీసుకెళ్తే మంచిదని పలువురు అభిప్రాయపడుతున్నారు. సంఘటన జరిగితే చాలా తీవ్రంగా ఉంటుందని, చేతులు కాలక ముందే ఆకులు పట్టుకున్నట్టు ఉంటుంది. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకుంటే ఏమి లాభం అన్న చందంగా ఉందని చెప్పవచ్చు. ప్రస్తుతం అధికారులు గానీ, నాయకులు గానీ సంఘటన చోటు చేసుకున్న తర్వాత తీవ్రంగా స్పందిస్తారు కానీ సంఘటన జరగక ముందు స్పందిస్తే మంచిదని, వెంటనే స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మీదుగా వెళ్లిన విద్యుత్ (ఎల్.టి.లైన్) ను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

విద్యార్థుల్లో పఠన నైపుణ్యాలను పెంపొందించాలి

విద్యార్థులకు సూచనలు అందిస్తున్న ఉపాధ్యాయ బృందం

ఉప్పునుంతల ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులు పఠన నైపుణ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సదగోడు, పెద్దాపూర్, లక్ష్మాపూర్ , మామిళ్ళ పల్లి, దాసర్లపల్లి తదితర పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టికలను తనిఖీ చేశారు. స్కూల్ గ్రాంట్స్, మెయింటెనెన్స్ గ్రాంట్స్ అమ్మ ఆదర్శ పాఠశాల నిధుల వినియోగం తదితర రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన అమలు తీరును పరిశీలించారు. ఎండిఎం రికార్డులను తనిఖీ చేశారు అదేవిధంగా విద్యార్థుల ప్రగతి నమోదు రికార్డులను తనిఖీ అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఆధునిక బోధన పద్ధతులను ఉపయోగించి అవగాహన పెంపొందించేలా కృషి చేయాలన్నారు. క్రమా నుసారంగా విద్యార్థుల అభ్యసన ప్రగతిని ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించేలా తల్లి దండ్రులు అవగాహన కల్పించాలని కోరారు. పీటీఎం సమావేశంలో తల్లిదండ్రులలో వ్యక్త పరిచిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలి అని సూచించారు. స్కూల్లో నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమాన్ని రికార్డులలో నమోదు చేయాలని అన్నారు. విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఆ పాఠశాలలో నిర్వహించిన తనిఖీ పట్ల వారు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసి సంతృప్తి వ్యక్తం చేశారు .ఈ తనిఖీ లో ఎంఈఓ చంద్రశేఖర్ ఉప్పునుంతల హైస్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం, జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి, కాంప్లెక్స్ కార్యదర్శి జక్కా రామస్వామి,రిసోర్స్ పర్సన్ జగదీశ్వర్, ఆయా పాఠశాల హెచ్ఎంలు జ్యోతి, శంకర్ రాథోడ్, వెంకటయ్య, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం

క్షీరాభిషేకం చేస్తున్న తండా వాసులు

పెబ్బేరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : పెబ్బేరు మండలం కంచిరావుపల్లి తండాలో మంగళవారం రోజు గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎన్నో ఏళ్ల నుంచి పెండింగ్లో ఉన్న మా రోడ్డును మేఘారెడ్డి కృషి వల్ల రోడ్డు వేశారని దానికి ఎమ్మెల్యే కు రుణపడి ఉంటామని తండావాసులు తెలియజేశారు. తండా నుంచి రాత్రి వేళల్లో, వానకాలంలో, హాస్పిటల్ కు వెళ్లాలంటే భయంకరంగా ఉండే తండా ప్రజలను ఎమ్మెల్యే రోడ్డు వేయడం వల్ల కష్టాల నుంచి బయటపడ్డామని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలు నాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బాలు నాయక్ , లక్ష్మణ్ నాయక్, దేవుల నాయక్, సక్రు నాయక్, మంగ్య నాయక్, నార్య నాయక్, పిరు నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు భక్త మార్కండేయ శివాలయంలో కళ్యాణం

ఉప్పునుంతల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ భక్త మార్కండేయ శివాలయం అచ్చంపేట లో నేడు బుధవారం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం జరుగుతున్నట్లు ఆలయ అధ్యక్షుడు వనం పర్వతాలు, కోట కిషోర్ లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఆలయ కమిటీ అధ్యక్షుడు వనం పర్వతాలు వారి దంపతుల ఆధ్వర్యంలో ఉత్సాహ విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకం చేశారు. పార్వతీ పరమేశ్వరులను అలంకరణ చేసి కళ్యాణానికి సిద్ధపరిచారు. మంగళవారం మంగళ స్నానాలు, లోక కళ్యాణార్థం, రుద్ర హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు పలు రకాల గాజులను అలంకరించుకొని గోరింటాకు కార్యక్రమం చేపట్టారు. నేడు బుధవారం కళ్యాణం అనంతరం సాయంత్రం ఉత్సావ,విగ్రహాలను భజనలు, నృత్య ప్రదర్శన ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని వారు పేర్కొన్నారు. అనంతరం పార్వతీ పరమేశ్వరుల దివ్య శాంతి కళ్యాణ మహోత్సవం కార్యక్రమం జరుగును. ఈ కళ్యాణంలో పులిజాల శ్రీనివాసులు, కర్ణాటక రాములు దంపతులు కూర్చొని కళ్యాణం నిర్వహిస్తారని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వనం పర్వతాలు, చిలువేరు ధనరాజ్, కర్నాటి రాములు, కర్నాటి నారాయణ, వనం వేణు, గుజ్జరి నరసింహ, మాకం మల్లయ్య, ఇమ్మడి రమేష్, కర్ణాటక నవీన్, శకుంతల, గీతలు పాల్గొన్నారు.

ఎల్ఓసి చెక్కు పంపిణీ

ఎల్ఓసి చెక్కును అందజేస్తున్న దృశ్యం

మద్దూర్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : మద్దూర్ మండల పరిధిలోని మోమినాపూర్ గ్రామానికి చెందిన మేకల బీములు కుటుంబ సభ్యులకు మంగళవారం కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి ఎల్ఓసి చెక్కు రూ.2 లక్షల 75 వేల పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎవరికైనా అందిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ అంబరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- మరో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన గుండాల
- నేడు మహాశివరాత్రికి పెద్ద ఎత్తున తరలిరానున్న భక్తులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ
- మార్చి 04న పెద్ద రథోత్సవం. మార్చి 12వ తేదీ వరకు ఉత్సవాలు



అంబరామలింగేశ్వరస్వామి మూల విరాట్

వెల్దండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ అంబరామలింగేశ్వరస్వామి దేవాలయం హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారికి వెల్దండ మండల కేంద్రం నుంచి 4 కిలో మీటర్ల దూరంలో కలదు. మరో దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన గుండాల అంబరామలింగేశ్వరస్వామి విరాజిల్లుతుంది. 11వ శతాబ్దానికి చెందిన పురాతన దేవాలయంగా ప్రసిద్ధికెక్కినది. కాశీ పుణ్యక్షేత్రం నుంచి గుండాల సప్తగుండంలోకి భూగర్భజల ద్వారం ఉందని, అక్కడ బెత్తేం వేస్తే ఇక్కడ తేలుతుందని పురాణాలు చెబుతున్నాయి. కాశీ పుణ్యక్షేత్రంలో స్నానం ఆచరించిన, గుండాల అంబరామలింగేశ్వరస్వామి వద్ద స్నానం ఆచరించిన ఒకే పుణ్యఫలం లభిస్తుంది. ఈ యేటా అంబరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం ఆలయ ప్రదిక్షిణం, గోపూజ, గణపతిపూజ, పుణ్యహ వాచనం, పంచగవ్యము, ఋత్విగ్వరణ, ధీక్షాధారణ, రక్షాబంధనము, అఖండ దీప స్థానము, మండపారాధన, తీర్థ ప్రసాద వినియోగము, సాయంత్రం 5 గంటలకు మృత్సంగ్రహణ, అంకురార్పణ, ధ్వజారోహణము, త్రిశూలపూజ, అగ్ని ప్రతిష్టాపన, మూల మంత్ర వాహనము, బలిహరణ, నిరాజన, మంత్రపుష్పముల కార్యక్రమాలతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. 26న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం 4 గంటలకు మహాన్యాస, పూర్వాక, ఏకాదశ రుద్రాభిషేకం, అంబ పరమేశ్వరి దేవికి అలంకరణ, అభిషేకం, లలితాష్టోత్తర కుంకుమార్చన, ఉదయం 7గంటలకు స్వామి వారికి భక్తులచే అభిషేకం, అర్చనలు, రుద్రవాహనం, సాయంత్రం 4గంటలకు స్వామి వారి ఉత్సవ మూర్తుల వెల్దండ గ్రామ ప్రదిక్షణ, రాత్రి 10 గంటలకు అంబరామలింగేశ్వరస్వామి కళ్యాణోత్సవం, మార్చి 02న తేదీన రుద్రవాహనం, మూలమత్ర వాహనములు, వాస్తు మండపారాధన, వాస్తుహవనం, సాయంత్రం 6గంటలకు మండపదేవాత ఆహ్వానము, యాగశాల, బలిహరణ, చతుర్వద సస్తి, రుద్రపారాయణం, సూర్యనమస్కరములు, వాస్తు బలిహరణ, శాంతికుంభస్థాపన, ఆలయ దేవతహవనము, బలి హరణ, స్వామి వారికి ఏకాదశ రుద్రాభిషేకం, అష్టోత్తర శతకల శస్థాపన, ఉత్సవ మూర్తులకు వంసతోత్సవం, పుష్పోత్సవము,(చిన్న తేరు), మార్చి 04 ఉదయం 8గంటలకు స్వామి వారికి ఏకాదశ రుద్రాభిషేకం, అంబ పరమేశ్వరి దేవీ క్షీరాభిషేకం, విశేష మంగళ ద్రవ్యములతో అభిషేకం, విశేష అలంకరణ, భక్తులచే అమ్మవారికి లలితసహస్రనామాలచే కుంకుమార్చనలు, మంత్ర పుష్ప, తీర్థప్రసాదన, తెల్లవారుజామున 2 గంటలకు పెద్ద రథోత్సవం, మార్చి 05న రాత్రి 9 గంటలకు వృషభవాహన సేవ, మార్చి 06న మధ్యాహ్నం 12గంటలకు హంసవాహన తెప్పోత్సవం, 12గంటలకు నాభబలి, 07 తేదీన న అంబరామలింగేశ్వర దేవికి అభిషేకం, అలంకరణ, సహస్రనామ కుంకుమార్చన, మూల మంత్ర హవానము, నవగ్రహ వాహనము, లక్ష్మికుభేరహవానము, తీర్థప్రసాద వితరణ, 12వ తేదీన ఉదయం 9గంటలకు అదిత్యాది నవగ్రహ దేవతా, మూలమూర్తుల, మూలమంత్ర సహిత రుద్రహవానము, మధ్యాహ్నం 12గంటలకు అష్టదిగ్బాలి, బలిహరణ, మహాపూర్ణహుతి, అమ్మవారికి అభిషేకం, భక్తులచే సమర్పించిన వడిబియ్యం సమర్పణ, మహా నివేధన, మహా మంగళహారతి, స్వస్తివచనం, స్వామి వారి గ్రామోత్సవంలు శైవాదమోక్త ప్రకారంగా జరపబడును. కావున భక్తులు ఇట్టి భగవత్ సేవ కార్యక్రమములనందు సకుటుంబ సపరివారంగా పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని దేవాలయ కమిటీ సభ్యులు, అర్చకులు తెలిపారు.

చదువుతోనే భవిష్యత్తు

- గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి

పుస్తకాలు పంపిణీ చేస్తున్న ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: మంచిగా చదువుకుంటేనే భవిష్యత్తు బాగుంటుంది అని మహబూబ్ నగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి విద్యార్థులకు సూచించారు. ఎమ్మెల్యే ఆత్మీయ కానుక డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను ఆయన డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిఎంఓ బాలు యాదవ్‌తో కలిసి ప్రభుత్వ గాంధీ రోడ్ హైస్కూల్, ప్రభుత్వ మోడల్ బేసిక్ పాఠశాల, లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ 2డి , 3డి యానిమేటెడ్ స్టడీ మెటీరియల్స్ ఉచితంగా అందిస్తున్నారని, ఈ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ఉపయోగించడం వల్ల పాఠ్యాంశాలు సులభంగా అర్థం అవుతుందన్నారు.

మీ చేతుల్లోనే దేశ భవిష్యత్తు : ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్ దేశ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ఆత్మీయ కానుక 2డి 3డి యానిమేటెడ్ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను కుమ్మరి వాడి, మార్కెట్ రోడ్ ప్రభుత్వం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ గారితో కలిసి ఆయన పంపిణీ చేశారు.

ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి : రాష్ట్ర కార్యదర్శి

గోడపత్రిక విడుదల చేస్తున్న నాయకులు

ఆత్మకూరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చినటువంటి సిపిఎస్ విధానాన్ని రద్దు చేసేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని ఈ మేరకు ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి మోహన్ బాబు వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి గౌస్ తదితరులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం రోజు మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో తమ సంఘం ఆధ్వర్యంలో మార్చి రెండవ తేదీన హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద చేపట్టనున్న ధర్నా కార్యక్రమం గోడపత్రికను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకుని ఉద్యోగులకు న్యాయం చేయాలని అందులో భాగంగానే తక్షణమే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలుపరచాలని వారి విజ్ఞప్తి చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా తమ సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తున్నప్పటికీ అటు ఉన్నతాధికారులు ఇటు ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం తమ సమస్యలను పరిష్కరిస్తారని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో నిరవధిక ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఆత్మకూరు ఏపీఎం శ్రీరాంరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మద్దిలేటి, జయమ్మ, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

చెరుకు రైతుల ఖాతాల్లో ఫ్యాక్టరీ యాజమాన్యం డబ్బులు జమ చేయాలి

ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ కు వినతి పత్రం

అమరచింత, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : కృష్ణవేణి చెరకు ఫ్యాక్టరీ యాజమాన్యం చెరుకు రైతులకు రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలని తెలంగాణ చెరుకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిఎస్ గోపి కోరారు. మంగళవారం చెరుకు రైతుల సమస్యలను పరిష్కరించాలని కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా మాజీ కార్యదర్శి, ఎండి జబ్బార్ తో కలిసి జిఎస్ గోపి మాట్లాడుతూ, కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ యజమాన్యం సిఫార్సుల మేరకు చెరుకు రైతులు ఎక్కువ లాభం వస్తుందని చెరుకు పంటలు పండిస్తే యాజమాన్యం చెరుకు రైతులను నిరాశ పరుస్తున్నారని ఆయన అన్నారు. గతంలో చెరుకు రైతులకు సబ్సిడీ డ్రిప్పు, విత్తనాలు పెట్టుబడి సహాయం చెరుకు ఫ్యాక్టరీ యజమాన్యం అమలు చేశారని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా రైతులకు సబ్సిడీ డ్రిప్పు తో పాటు చెరుకు రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే చెరుకు రైతుల దగ్గర పంట కొనుగోలు చేసి 40 రోజులు గడుస్తున్న రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయడం లేదని వెంటనే యజమాన్యం స్పందించి చెరుకు రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆయన కోరారు. చెరుకు రైతుల సమస్యలు యాజమాన్యం పరిష్కరించకుంటే చెరుకు రైతులను సమీకరించి పోరాటాలకు సిద్ధమవుతామని వారు కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ యజమాన్యాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో అరుణ్ కుమార్ , వెంకట్ రాములు, వెంకటేశ్వర్లు, శివలక్ష్మి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పిపిఎల్-6 ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

పాతపల్లి ప్రీమియర్ లిగ్-6 ను ప్రారంభించిన పెబ్బేరు, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు

పెబ్బేరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా పాతపల్లి ప్రీమియర్ లీగ్-6 ను ప్రారంభించిన పెబ్బేరు, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మొదటి బహుమతి 20000/- రూపాయలు యూత్ కాంగ్రెస్ తరపున అందజేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండలం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ యం.రాజేష్, జిల్లా సెక్రటరీ యు.శివకుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి సూగూర్ శివ,తోమాలపల్లి గుడిసెరమేష్ కుమార్, పెంచికలపాడు నరేష్, గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ నాయుడు, శ్రీరంగాపురం మండల సింగల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు, వెంకటరమణ డైరెక్టర్ వెంకటయ్య, గ్రామ యువత, పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు. పాతపల్లి ప్రీమియర్ లీగ్-6కి క్రీడాకారుల కోరిక మేరకు నాలుగు టీమ్‌లకు టీషర్ట్స్ ను వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఎఐసిసి నేషనల్ హెడ్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి అందించడం జరిగింది. మంగళవారం క్రీడాకారుల ఆహ్వానం మేరకు క్రికెట్ ప్రాంగణానికి విచ్చేసిన డాక్టర్ జల్లేల ఆదిత్య రెడ్డి కి ఘనంగా సన్మానించి క్రీడాకారులతో కాసేపు క్రికెట్ ఆడడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులతో మానసిక భౌతిక నైపుణ్యం అభివృద్ధి జరుగుతుందని క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావానికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తోమలపల్లి కృపాకర్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లపురెడ్డి రణదీర్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్, పాతపల్లి చంద్రశేఖర్, పి.అనిల్, చరణ్, ఆరీఫ్, ఇమ్రాన్, ఆజన్న, ఆనంద్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణం... కమనీయం..

వెల్టూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు

వెల్టూర్‌లో జరిగిన కళ్యాణాన్ని తిలకిస్తున్న గ్రామస్తులు

ఉప్పునుంతల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : మండలంలోని వెల్టూరు గ్రామంలో జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఘనంగా రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం మాదిగ మేతర్లు వారి దంపతులు, గ్రామస్తుల సమక్షంలో ఘనంగా కళ్యాణం జరిగింది. అనంతరం కళ్యాణానికి హాజరైన భక్తులు అమ్మవారికి వడి బియ్యం, నూతన వస్త్రాలు, కానుకలు సమర్పించి మొక్కులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రెడ్డి రెడ్డి రంగారెడ్డి, మాజీ సర్పంచులు గున్నమోని లింగమయ్య యాదవ్, రాగి వేణుగోపాల్ రెడ్డి, అజిమొద్దీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లయ్య, మాదిగ మేతర్లు నరసయ్య, బాల్ చంద్రయ్య, దుర్గయ్య, నిరంజన్, లక్ష్మయ్య, బాల్ రాజు, రాజమౌళి, మల్లేష్, బాలరాజు, శ్రీను, జగన్, వెంకటేష్, అంజి, పరమేష్,అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

వెల్దండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: వెల్దండ మండలంలోని తిమ్మినోనిపల్లి గ్రామానికిచెందిన మేకలజ్యోతి ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీనాయకులు హరికిషన్ నాయక్ రూ.3వేలు, అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు గండికోట రాజు రూ.2వేలు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ రూ.3వేల ఆర్థిక సహాయాన్ని గ్రామా నికి చెందిన నాయకులు అందించారు. మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో గ్రామస్తులు యాదవరెడ్డి, గుమ్మ కొండ నరసింహ, గుమ్మకొండ శ్రీరాములు, మీసాల కుమార్, గడుసు శివ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలలో రాణించాలి

పాఠశాల కరస్పాండెంట్ శేఖర్

ఆక్స్ఫర్డ్ స్కూల్లో ఘనంగా స్పోర్ట్స్ మీట్ సెలబ్రేషన్

**ఉప్పునుంతల, ఫిబ్

అధికారుల అలసత్వం.. ఆకలితో చిన్నారులు...

గద్వాల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : ఎఫ్ ఎల్ ఎన్ ప్రతిభ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా స్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీలకు సుమారు 300 పైగా విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలు జరుగుతున్న బాలభవన్‌లో విద్యాశాఖాధికారుల నిర్లక్ష్యం కారణంగా చిన్నారులు ఆకలితో అలమటించారు. సుమారు 300లకు పైగా విద్యార్థులు ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. 150 మందికి సరిపడే భోజనాలు ఏర్పాటు చేసినట్లు విద్యార్థుల తల్లి తండ్రులు, కొందరు విద్యార్థులు ఆరోపించారు. విద్యా శాఖ ఉన్నతాదికారుల తప్పిదం వల్ల అభం, శుభం తెలియని చిన్నారులు ఆకలితో తల్లడిల్లి పోయారు. కొందరు సొమ్మసిల్లి పోయారు. చిన్నారుల ఆకలిపై అధికారులు స్పందించక పోవటంపై పలువురు విస్మయం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ విచారణ జరుపాలని విద్యార్థుల తల్లి తండ్రులు కోరుతున్నారు. ఈ విషయం పై విద్యాశాఖ అధికారులకు వివరణ కోరెందుకు ప్రయత్నం చేయగా అందుబాటులో లేరు.

విద్యతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

సైన్స్‌ఫెర్‌పై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలి:డీ ఈ ఓ అబ్దుల్ గని

పానుగల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే విజ్ఞాన మేలలు విద్యార్థుల మేధో శక్తిని పెంపొందించడానికి దోహదపడతాయని వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ గని అన్నారు. మంగళవారం పానుగల్ మండల పరిధిలోని తెల్లరాళ్లపల్లి గ్రామంలోనీ లిటిల్ స్టార్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ మేళాలో విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల ప్రయోగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని దానికి అనుగుణంగా విద్యార్థులు చదవాలన్నారు. విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 కు పైగా స్టాల్స్ ను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, సామాజిక కార్యకర్త గంధం నాగరాజు, పాఠశాల అన్ కరస్పాండెంట్ కాకం ఆంజనేయులు, ప్రిన్సిపాల్ భాస్కర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : బ్యాంకుల్లో అందించే సేవలు ప్రతి ఒక్కరూ విశ్వసించదగినవని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, అసిస్టెంట్ లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఏఎల్డీఎం) సాయి చెప్పారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆశా కార్యకర్తలకు ఆర్థిక అక్షరస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎల్డీఎం మాట్లాడుతూ బ్యాంకుల్లో అందించే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత సాధించాలంటే పొదుపులతోనే సాధ్యపడుతుందన్నారు. ప్రభుత్వ భీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా, ప్రధానమంత్రి సురక్షా భీమా యోజన పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన పథకాల ద్వారా ఉండే లబ్దిని వివరించారు. 20 రూపాయలతో కూడిన ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజనతో భీమా చేయించుకుంటే ఆపద సమయాల్లో బాధిత కుటుంబాలకు రూ.2లక్షల వరకు ప్రమాద భీమా సొమ్ము అందుతుందన్నారు. భీమా చేయించుకొని ధీమాగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేర్‌కు 30 పడకల ఆసుపత్రి మంజూరు

హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

పెబ్బేరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : పెబ్బేరు కు 30 పడకల హాస్పిటల్ మంజూరు చేసినందుకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ రోడ్డుపై పెబ్బేరు ఉన్నందుకు ఎన్ హెచ్ 7 రోడ్డుపై తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడం వల్ల పెబ్బేరు లో 30 పడకల హాస్పిటల్ అవసరమని తూడి మేఘారెడ్డి కృషి వల్ల మంజూరు చేయడం జరిగింది. అని కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు. 14 నెలల నుంచి పెబ్బేరు మండలానికి నిధులలో పెబ్బేరు మండలం పై ప్రత్యేక దృష్టి సాధించి పెబ్బేరు మండలానికి 30 పడకల హాస్పిటల్ మంజూరు చేయించినందుకు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి కి ప్రత్యేక చొరవ తీసుకొని ఆస్పిటల్ కృషిచేసిన తూడి మేఘారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాసులు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సాగర్, రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, దయాకర్ రెడ్డి ,భాను ప్రకాష్ రెడ్డి, రాములు యాదవ్, యుగేందర్ రెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం మార్చి 2వ తేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా వనపర్తిలో భూమి పూజ చేస్తారని తెలియజేశారు.

పలు అభివృద్ధి పనులకు భూమి పూజ

పానుగల్,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:మండల పరిధిలోని మాధవరావుపల్లి గ్రామంలో మంగళవారం పలు అభివృద్ధి పనులకు మండల కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు. ఇటీవల మంజూరైన గ్రామపంచాయతీ బిల్డింగ్ నిర్మాణానికి భూమి పూజ తో పాటు అదే గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అవగాహన సదస్సులో పాల్గొని ఇందిరమ్మ ఇండ్లపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిందిగా కార్యకర్తలను వారు కోరారు. ఇందిరమ్మ ఇండ్ల జిల్లా అధికారి, మండల ఎంపీడీఓ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు కేతపల్లి రవి, మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, క్లాస్ 1 కాంట్రాక్టర్ తిరుపతయ్య సాగర్ ,మండల నాయకులు బ్రహ్మయ్య, రాము యాదవ్, వాల్మీకి, మాదరావుపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచందర్, మాజీ ఎంపిటిసి సుబ్బయ్య యాదవ్, జగదీష్ గ్రామ పార్టీ నాయకులు ఇద్దరమ్మాయిల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు తెలంగాణ రాష్ట్ర బాస్కెట్ బాల్

అండర్ 16 బాలబాలికల జట్లకు ఎంపికలు

మహబూబ్‌నగర్,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: నేడు మహబూబ్ నగర్ జిల్లా బాస్కెట్ బాల్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం మైదానంలో తెలంగాణ రాష్ట్ర బాస్కెట్ బాల్ అండర్ 16 బాలబాలికల జట్లకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు మహబూబ్ నగర్ జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మసూద్ బిన్ అహ్మద్ జాకీర్ అడ్వకేట్, నారుల్లా హైదర్ మంగళవారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ ఎంపికలకు తెలంగాణ రాష్ట్ర అంతర్ జిల్లాలనుండి 150మంది బాలబాలికలు, 15మంది సాంకేతిక అధికారులు హాజరు కావడానికి అవకాశాలు ఉన్నాయా అని పేర్కొన్నారు. క్రీడాకారులకు ఎలాంటి ఆటంకం కలగకుండా అన్ని విధాలుగా ఏర్పాట్లను పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైన క్రీడాకారులు 40వ జాతీయస్థాయి బాస్కెట్ బాల్ అండర్ 16 బాల బాలికల ఛాంపియన్ షిప్ పోటీలలో నివేదిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా బాస్కెట్ బాల్ సంఘం చైర్మన్ మీరు అర్షద్ అలీ,మహబూబ్‌నగర్ జిల్లా బాస్కెట్ బాల్ సంఘం సభ్యులు కె. శుభాన్ జమీర్, ఖలేదు అలీ, మహమ్మద్ ఇలియాస్, గోపాలకృష్ణ, ఫరూక్ మమకరం తదితరులు పాల్గొన్నారు.

పీఎం శ్రీ క్షేత్ర పర్యాటన చేసిన పాఠశాల విద్యార్థులు

అడ్డాకుల ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల అడ్డాకుల విద్యార్థులు క్షేత్ర పర్యాటనలో భాగంగా మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయం, తెలంగాణ గ్రామణ వికాస్ బ్యాంక్ పోలిస్ స్టేషన్ సందర్శించారు. రోజువారి కార్యక్రమాల గూర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ పంచాయితీ విదులు, సిబ్బంది వివరాలు, ఆదాయ మార్గాలు తదితర వివరాలను గ్రామ పంచాయతీ కార్యదర్శి సరస్వతిని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు గ్రామీణ వికాస్ బ్యాంకు సందర్శించిన విద్యార్థులు బ్యాంకు కార్యకలాపాలు, డిపాజిట్ ఓచర్, విత్ డ్రా వడ్డీవసూళ్లు ,తదితర వివరాలను బ్యాంక్ మేనేజర్‌ను అడిగి తెలుసుకున్నారు. కేసులు ఎలా నమోదు చేసి, విచారణ ఎలా చేస్తారని విషయాలు మరియు ఎఫ్ఐఆర్ నమోదు తదితరవివరాలను అడ్డాకుల పోలీస్‌స్టేషన్ సందర్శించి విద్యార్థులు ఎస్సై శ్రీనివాసులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఎస్ఐ సానుకూలంగా స్పందించి సమాధానాలు చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు షమీ,జుర్రు నారాయణయాదవ్, చంద్రకళ, మంజుల, ఆంజనేయులు, భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

కూలీ డబ్బులు తక్షణమే విడుదల చేయాలి

మండల వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు జలాపురం సురేందర్

కొల్లాపూర్, జనవరి 25 ప్రభాతవార్త : మండల పరిధిలోని అమరగిరి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీనీ జివెంకటేష్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులు జి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి మల్లయ్య, ఉపాధ్యక్షులు కురుమయ్య, సహాయ కార్యదర్శి నాగరాజు.సభ్యులు అంకమ్మ, దేవమ్మ, మైసమ్మ, శివుడు, వెంకటయ్య, తిప్పన్న ఈ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మికసంఘం కొల్లాపూర్ మండల ఉపాధ్యక్షులుజల్లాపురం సురేందర్ హాజరయ్యారు.

సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రజలు గత 2022వ సంవత్సరం నుండి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేయడం జరిగిందనీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ, కుంటి సాకులు చెబుతూ ఇప్పటివరకు చాలా మందికి ఉపాధి హామీ కూలీ డబ్బులు కూలీలకు ఇవ్వలేదని అన్నారు. కావున తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు డబ్బులు విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల మండలంలో ఉపాధి హామీ కూలీలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదాల కేసులను అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టాలి

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలి

నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎస్పీ శ్రీనివాస్ రావు, డిఎస్పీ మొగులయ్య, సీఐలు

గద్వాల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదాల కేసులను అన్ని కోణాలలో విచారించాలని, అలాగే జిల్లా లో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ హాల్ నందు జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును సంబంధిత ఎస్సై పారదర్శకంగా విచారణ చేపట్టి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ట్రెస్పాస్ అనుమతీ లేకుండా ఇతరులు భూమి ల, ప్లాట్స్‌లలో/ ఇండ్లలోకి వెళ్లి కబ్జా చేయడం కేసులలో శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూడాలని అన్నారు. జిల్లా లో నమోదు అవుతున్న రోడ్డు ప్రమాదాల కేసులలో అన్ని కోణాలలో విచారణ చేపట్టి అది నిజంగానే ప్రమాదమా, లేక మరెదైన కుట్ర ఉన్నదా వంటి అంశాల పై లోతుగా విచారణ చేపట్టాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చెయ్యడం, హాట్ స్పాట్స్ గుర్తించి అవసరమైన చోట బారికెడ్స్, లైటింగ్, స్పీడ్ బ్రేకర్స్, సైన్ బోర్డ్ వంటివీ ఆర్ అండ్ బి వాళ్ళతో ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నమోదు అయిన ప్రతి ప్రాపర్టీ కేసును పెండింగ్ లేకుండా సరైన సాక్ష దారాలు సేకరించి చేదించాలని అన్నారు. సస్పెక్ట్స్, రౌడీ షీటర్ ల ఇండ్లను తరచు సందర్శించి నిఘా ఉంచాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లాలో పేకాట శిబిరాలు ఎక్కడ జరిగిన నిఘా ఉంచి పట్టుకోవాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల పై కూడా జిల్లా లో నిఘా ఉంచాలని , మహిళల పై ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని, షి టీమ్, బ్లూ కోల్ట్స్ ద్వారా విద్య సంస్థలు పరసర ప్రాంతాల్లో మాఫ్టి లో ఉండి నిఘా ఉంచాలని అన్నారు. సైబర్ నేరాలలో ఫ్రీజ్ అయిన అమౌంట్ కోర్టు అనుమతి తో బాధితులకు అందజేయాలని అన్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. నమోదు అయిన కేసులలో అరెస్ట్ పెండింగ్ లేకుండా చూడాలనీ, పోక్సో, ఎస్సీ/ఎస్టీ కేసులలో త్వరగా విచారణ చేపట్టి 60 రోజుల్లో కోర్టులలో చార్జీ షీట్ చెయ్యాలని సూచించారు. నేడు శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలంపూర్ తో పాటు అవసరమైన దేవాలయాల దగ్గర బి/బి ను పకడ్బందీ గా ఏర్పాటు చేసుకోవాలని, రాబోయే లోక్ అదాలత్ లో రాజీకి అవకాశం ఉన్నా కేసులను సమీక్షించాలని ఆదేశించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. సమీక్ష అనంతరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హిట్ అండ్ రన్ కేసులో ఒకరు మృతి చెందగా ప్రమాదానికి కారణమైన వాహనం ను గుర్తించి చేధించడం లో ప్రతిభ కనబరచిన కానిస్టేబుల్ రామకృష్ణ ను జిల్లా ఎస్పీ క్యాష్ రివార్డ్ తో అభినందించారు. ఈ సమావేశంలో డి .ఎస్పి వై.మోగిలయ్య, సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు, గద్వాల్ ,ఆలంపూర్, శాంతి నగర్ సీఐ లు టి.శ్రీను, రవి బాబు, టాటా బాబు, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, డీసీ అర్బి ఎస్సై రజిత తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు గోదామును తగలబెట్టిన దోషులను గుర్తించండి

బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

పెబ్బేరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : వనపర్తి జిల్లా పెబ్బేరు మార్కెట్ యార్డు గోదాంలో జరిగిన అగ్ని ప్రమాదంపై విచారణ వేగవంతం చేసి దోషులను గుర్తించాలని తెలంగాణ డిజిపి డాక్టర్ జితేందర్ కి బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ లక్డికాపూల్ లోని డీజీపి కార్యాలయంలో ఆయనను కలిసి అగ్నిప్రమాద ఘటనపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 01.04.2024న వనపర్తి జిల్లా పెబ్బేరు మార్కెట్ యార్డు గోదాంలో జరిగిన అగ్ని ప్రమాదంలో రూ.10 కోట్లకు పైగా విలువ చేసే 12.94 లక్షల గన్నీ బ్యాగులు ధ్వంసమైన ఘటనపై పెబ్బేరు పోలీసులు ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకోవడం లేదని అన్నారు. ఈ సంఘటన మౌలిక సదుపాయాలపై కూడా తీవ్ర ప్రభావం చూపిందని, మూడు గోదాములు సైతం నిరుపయోగంగా మారాయని, వాటి విలువ దాదాపు రూ.10 కోట్లకు పైగానే ఉంటుందన్నారు. ఎఫ్ఐఆర్ నమోదైనప్పటికీ, విచారణ ముగింపునకు రాకపోవడం, నెలల తరబడి ఛార్జ్‌షీటు దాఖలు చేయకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ముఖ్యమైన ఆర్థిక, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, బాధ్యులపై ఛార్జ్ షీట్, అవసరమైన చట్టపరమైన చర్యలను త్వరగా దాఖలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అగ్ని ప్రమాదానికి ముందు గోనె సంచులలో గణనీయమైన భాగాన్ని దుర్వినియోగం చేసి ఉండవచ్చని నివేదికలు సూచిస్తున్నాయని, రికార్డులను ధ్వంసం చేయడానికి భీమాను మోసపూరితంగా క్లెయిమ్ చేయడానికి అగ్నిప్రమాదం జరిగిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. విద్యుత్ కనెక్షన్ లేకపోవడం వల్ల ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం లేదని, ఇది ఉద్దేశపూర్వకంగా కాల్పులు జరిపినట్లుగా పలు అనుమానాలకు తావిస్తుందన్నారు.అందుబాటులో సాక్ష్యాధారాలు ఉన్నప్పటికీ, దర్యాప్తు ఎటువంటి నిర్దిష్ట అరెస్టులకు దారితీయలేదని, చర్యలో సాధ్యమయ్యే జాప్యం గురించి ఆందోళనలు లేవనెత్తుతున్నాయన్నారు. న్యాయాన్ని నిర్ధారించడానికి, సాక్ష్యాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఛార్జిషీటును తక్షణమే దాఖలు చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. జిల్లా సరఫరా అధికారి (డిఎస్ఓ) సంఘటన జరగడానికి కొద్ది రోజుల ముందు సెలవుపై వెళ్లారని, పౌరసరఫరాల సంస్థ వనపర్తి ఇంచార్జి జిల్లా మేనేజర్ కూడా ఆ అధికారేనని, ఈ విషయంపై మరింత లోతుగా విచారణ చేయవలసిందిగా డీజీపీని కోరినట్లు తెలిపారు. అగ్ని ప్రమాదానికి ముందు, తరువాత ఆర్థిక జరిగిన లావాదేవీలు, బీమా క్లెయిమ్‌లు, స్టాక్ మూవ్‌మెంట్ రికార్డులతో సహా అన్ని అంశాలపై సమగ్రమైన, నిష్పక్షపాత దర్యాప్తును జరిపి, గన్నీ బ్యాగ్‌ల దుర్వినియోగం, అగ్నిప్రమాదానికి ముందు వాటిని విక్రయించారా అనే దానిపై దర్యాప్తు చేస్తే అసలు నిజాలు బయటకు వస్తాయన్నారు. మా ఫిర్యాదుపై డిజిపి సానుకూలంగా స్పందించారని, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, న్యాయపరంగా పటిష్టమైన విచారణ జరిపి జాప్యం లేకుండా చార్జిషీట్ దాఖలు చేసి చర్యలు తీసుకుంటారన్న నమ్మకం తమకుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వజాగౌని వెంకటన్న గౌడ్, డాక్టర్ అశోక్, ఆర్టీఐ విభాగం అధ్యక్షుడు గుర్రం రాఘవేందర్, నాయకులు దేవర శివ, చంద్రయ్య, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నిఖార్సయిన వార్తలు వ్రాసి జర్నలిజం విలువలు కాపాడండి

జర్నలిస్టు లపై దాడులు జరుగుతే సహించం :రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్

కొత్తకోట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : నిఖార్సయిన వార్తలు వ్రాసి జర్నలిజం విలువలు కాపాడాలని జర్నలిస్టుల సమస్యల పట్ల నిబద్ధతతో పనిచేసే ఏకైక యూనియన్ అతిపెద్ద యూనియన్ టియుడబ్ల్యూజే ఐజేయు మాత్రమేనని జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన ప్రభుత్వం ద్రుష్టికి తీసుకొని వెళ్లి యూనియన్ పరంగా ఆదుకొంటామని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి మధు గౌడ్ అన్నారు. కొత్తకోట మండల కేంద్రంలోని క్యూఆర్ ఫంక్షన్ హాల్లో యూనియన్ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు. జర్నలిస్ట్ సమాజానికి ఎలాంటి సమస్య ఉన్న వెంటనే స్పందించి గతంలో సహాయం చేసిన విషయాలను వివరిస్తూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు చనిపోయిన జర్నలిస్ట్ కుటుంబాలకు యూనియన్ పరంగా ఆదుకొని వారి కుటుంబానికి పెన్షన్ సౌకర్యం కల్పించామని గుర్తు చేస్తూ ఇటీవల చనిపోయిన మరో నలుగురు జర్నలిస్ట్ కుటుంబాలకు వీలైనంత తొందర్లో ఆదుకొంటామని వారికి ప్రభుత్వ పరంగా రావాల్సిన ఆర్థిక సహాయాన్ని ఇప్పించి వారి పిల్లలకు ఉచిత విద్యతో పాటు ప్రెస్ అకాడమి నుండి ప్రతి నెల వచ్చే పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇస్తూ భవిష్యత్తులో కూడా జర్నలిస్ట్ లకు ఏ సమస్య వచ్చిన ఎవరైనా దాడులు జరిపిన సహించేది లేదని అదే మాదిరిగా స్పందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరావు, జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు మల్యాల బాలస్వామి, సభ్యత్వ నమోదు ఇంచార్జ్ బి.రాజు, కొత్తకోట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆంధ్రజ్యోతి రాములు, జిల్లా కార్యదర్శి నాకొండ యాదవ్, సాక్షి రవికుమార్, వార్త స్టాప్ రిపోర్టర్ విజయ్, నరసింహ రాజ్, ఎన్టివి అంజి, బిగ్ టీవీ అరుణ్, వార్త ధనుష్, ప్రజా పక్షం తిరుపతి రెడ్డి, వెలుగు లక్ష్మి నారాయణ, మన తెలంగాణ గోవర్ధన్, ఆంధ్రప్రభ రాజు, పొలిటికల్ పవర్ ఈశ్వర్, ఎన్‌హెచ్ టీవి అజహర్, ఉర్దూ జర్నలిస్ట్ ఎండి సలాం, ముద్ర న్యూస్ జర్నలిస్ట్ ఖాజా మైనుద్దీన్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సందరాముడు, టీ న్యూస్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

వనపర్తి క్రైమ్,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:ఆరుగ్యారెంటీలతో మాటున అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ అని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ పేర్కొన్నారు. మంగళవారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో 2 లక్షల రుణమాఫీ జరగలేదని రైతులు కౌలు రైతులకు రైతు భరోసా 15 వేలు ఇస్తానని రైతు కూలీలకు 12 వేలు నిరుద్యోగులకు 4 నిరుద్యోగ భృతి లేదు డిగ్రీ విద్య విద్యార్థులకు స్కూటీ రాలేదని ఆయని ప్రశ్నించారు. కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం లేదు మహిళాక్ష్మి పేరిట మహిళలకు పథకాలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని, జూనియర్ డిగ్రీ కళాశాలలో లెక్చరర్ల కొరత తీవ్రంగా ఉందని ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు పూర్తి చేస్తామని కేవలం 20 వేలకు పరిమితమయ్యావని హామీల అమలు చేతకాక రాష్ట్రాన్ని దివాలా తీయిస్తున్నారని, ఆయన మండిపడ్డారు. వనపర్తిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి మధ్య విభేదాలు బగ్గుమన్నాయని ఎమ్మెల్యే మేఘారెడ్డి బోగస్ శంకుస్థాపనలు చేస్తున్నారని కాంగ్రెస్ వర్గ పోరులో వనపర్తి అభివృద్ధిలో కుంటుపడిందని తీవ్రంగా విమర్శించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని కెసిఆర్ పాలనలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి కాకుండానే వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేసి శంకుస్థాపనలపేట హడావిడి చేశారు. కానీ మోటర్లు మునిగిపోయి కాలిపోయిన పట్టించుకోని కారణంగానే బిఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టారని కాంగ్రెస్ కూడా సాగునీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని ఆ నిర్లక్ష్య

కన్నుల పండుగగా శ్రీలక్ష్మి పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణం

మొదటి పేజీ తరువాయి భాగం..

బహుమతితో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు లడ్డు ప్రసాదం జితేందర్ అందించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యేకు అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ కల్వ మనోహర్, దేవాలయ కమిటీ, భక్తి బృందం సభ్యులు, జిల్లా రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షుడు జూలూరి రమేష్ బాబు, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్‌కుమార్‌యాదవ్, డైరెక్టర్లు పసుల రమాకాంత్‌రెడ్డి, కల్వకుర్తి రైస్ మిల్లు అసోసియేషన్ సభ్యులు, పట్టణ, మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్, భక్తులు,మహిళలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులందరికీ బోజన ప్రసాదాలు పంపిణీ చేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- న్యాయ సేవ అధికార సంస్థ మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ఇందిరా

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని న్యాయ సేవ అధికార సంస్థ మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ఇందిరా అన్నారు. న్యాయ సేవ అధికార సంస్థ మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి డి. ఇందిరా జిల్లా జడ్జి బీ.పాపిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో మంగళవారం సైబర్ క్రైమ్ పై కోర్టు సిబ్బంది కి న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సైబర్ క్రైమ్ పోలీస్ వారు కొంత మంది తెలియక సైబర్ నేరగాళ్లు దోపిడీ వల్ల చాలా మంది నష్టపోతున్నారని, సైబర్ నేరగాళ్ల వల్ల కొన్ని యాప్ లు ఓపెన్ చేయడం వల్ల డబ్బులను దోచుకుంటున్నారని తెలిపారు. ఈ యాప్‌ల వల్ల గానీ ఏమైనా మెసేజ్ లు వల్ల గానీ, ఫ్రాడ్ ఫోన్ కాల్స్ కు గానీ అందరూ అప్రమత్తంగా వుండాలని తెలిపారు. సదస్సులో మొదటి అదనపు జిల్లా జడ్జి కళ్యాణ్ చక్రవర్తి, సైబర్ క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రావణ్ కుమార్, ఐసిఐసి బ్యాంక్ మేనేజర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

భౌరాపూర్ జాతరకు తరలిన చెంచులు

లింగాల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆప్పాపూర్ పెంట గ్రామ పంచాయతీ పరిధిలోని భౌరాపూర్ జాతర ప్రతి ఏటా మహాశివరాత్రి రోజున కళ్యాణోత్సవం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా లింగాల మండల పరిధిలోని పాత రాయవరం, రాయవరం, ధారారం, పద్మనపల్లి, ఎర్ర పెంట, చెన్నంపల్లి, అప్పాయిపల్లి, శ్రీరంగాపూర్, లింగాల, అవుసలికుంట, శాయిన్ పేట, సూరపూర్ గ్రామాల నుంచి చెంచులకు ప్రత్యేక ఆర్టీసి బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. వీరి భాధ్యతను ఐకెపి ఏపిఎం శ్రీహరి, చెంచు సమాఖ్య సిసీ యాదగిరి వెలుగు సిసి రామకృష్ణ, చందులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎపిఎం శ్రీహరి మట్లాడుతూ లింగాల మండలంలో నాలుగు బస్‌లు ఏర్పాటు చేశామని చెంచుల అందరిని తరలించి భౌరాపూర్ దగ్గర రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం బుధవారం రాత్రి తిరుగు ప్రయాణంలో అందరిని ఆయా గ్రామాలకు చేరస్తారని చెంచు సమాఖ్య సీసీ యాదగిరి తెలిపారు.

స.హ చట్టం మండల అధ్యక్షుడిగా నక్క సుధాకర్

చిన్నంబావి జనవరి 25 ప్రభాతవార్త : మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామానికి చెందిన సుధాకర్‌ను మండల సమాచార హక్కు చట్టం సాధన కమిటీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు డా. చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఈడిగ మహేష్ గౌడ్, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.దర్గేష్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈడిగ మహేష్ గౌడ్ మరియు బి.దర్గేశ్ నక్క సుధాకర్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నక్క సుధాకర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో వనపర్తి జిల్లా చిన్నంబావి మండల అధ్యక్షునిగా నియమించిన జాతీయ అధ్యక్షులు డా.చంటి ముదిరాజ్ కు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం కు కృతజ్ఞతలు తెలిపారు. నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ.. సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు.

పట్టుదలతో చదివితే ఏదైనా సాధ్యం

బిజినేపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : పట్టుదలతో చదివితే ఏదైనా సాధించొచ్చని ఎస్వీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్ గౌడ్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం బాలాజీ గార్డెన్లో పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు ముఖ్య అతిథిగా విశ్రాంత డీఐఈవో తూడి హనుమంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలన్నారు. నేటి సమాజంలో విద్యతోనే గుర్తింపు, హోదా లభిస్తుందని తెలిపారు. చదువుకునే రోజుల్లోనే విద్యార్థులు తమ జీవితాలను ఎలా తీర్చిదిద్దుకోవాలో ఆలోచించి అందుకు తగినట్లు నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లలు ఉన్నత విద్యలో రాణించినప్పుడే తల్లిదండ్రులు, కళాశాలకు మంచి పేరు వస్తుందన్నారు. క్రీడలు, ఇతర పోటీల్లో ప్రతిభకనబర్చిన 130 మంది విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణ నిలిచాయి. సమావేశంలో కళాశాల ఆధ్యాపక బృందం మదన్మోహన్ రెడ్డి, బండి నరసింహ, ఎండీ గౌస్, గోపి, వినోద్, రాములు, రామకృష్ణ, వెంకటయ్య, రేవతి సిబ్బంది సాయిలు, బాలమ్మ, రాజు తదితరులు ఉన్నారు.

మహిళలకు ఆర్థిక అక్షరాస్యత అవసరం

ఎస్‌బిఐ లింగాల బ్యాంకు మేనేజర్ మృదల్ మోహన్

లింగాల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: మహిళలకు ఆర్థిక అక్షరాస్యత అవసరమని లింగాల ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ మృదల్ మోహన్ అన్నారు. మంగళవారం లింగాల మండల పరిధిలోని సురాపూర్ గ్రామంలో లింగాల ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం వారి ఆధ్వర్యంలో ఆర్బిఐ అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా పొదుపు చేసే మహిళా సాధిస్తుంది ఘనత అనే అంశం పై సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ జీతాలు తీసుకునే వారు, వ్యాపారాలు చేసేవారు, గృహిణులు సురక్షితమైన పొదుపు మార్గాలను ఎంచుకొని భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు పొదుపు చేసుకోవాలన్నారు. ప్రైవేట్ సంస్థలు, వ్యక్తుల నుంచి తీసుకుంటే అధిక వడ్డీలు వసూలు చేసి ఆర్థికంగా నష్టం కలుగుతుందనే తదితర విషయాలపై అవగాహన కలిగించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాల సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు మన్సూర్, రూపేష్ శ్రీశైలం, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు సరస్వతి, హెల్త్ సూపర్వైజర్ సుజాత, అంగన్వాడీ టీచర్లు మహమ్మద్ బి.యశోద, మహిళలు పాల్గొన్నారు.

భ్రమరాంబికా అమ్మవారి బోనాలు పల్లకి సేవ

లింగాల,ఫిబ్రవరి25 ప్రభాతవార్త:మండలంలోని కొత్తకుంటపల్లి గ్రామంలో మంగళవారం భ్రమరాంబికా అమ్మవారి బోనాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏటా శివస్వాములు గ్రామానికి తూర్పు దిక్కున ఉన్న నర్మదేశ్వర ఆలయంలో భ్రమరాంబికా అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. పల్లకి సేవలో మల్లిఖార్జున భ్రమరాంబికా అమ్మవారిని ఉంచి భాజభజంత్రీల మధ్య, శివస్వాములు భక్తిపాటలతో మహిళలు మంగళహారతులతో ప్రధాన వీధుల గుండా ఊరేగించి తమ మొక్కులు తీర్చుకున్నారు. నేడు శివాలయంలో శివస్వాముల ఇరుముడి కార్యక్రమం ఉంటుందని గురుస్వామి పర్వతాలు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొలని కోరారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

సంపు నీటిలో పడి వ్యక్తి మృతి కేసు నమోదు

తెలకపల్లి, ఫిబ్రవరి25 ప్రభాతవార్త: నీటి సంపులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చేసుకున్నట్లు స్థానిక ఎస్సై బి.నరేష్ మంగళవారం తెలిపారు. సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలోని పెద్దూరు గ్రామానికి చెందిన ఇరుగజీవి కర్ణాకర్, తండ్రి సుల్తాన్ (35) సోమవారం ఇంటి నుండి బయలుదేరి తన సొంత పని మీద నాగర్‌కర్నూల్‌కు వెళ్లి తిరిగి తమ గ్రామ శివారులో గల తన పొలంలో వేసిన మొక్క జొన్న చేనుకు నీళ్లు పెట్టు పెట్టడానికి వెళ్ళగా అక్కడ సంపు మీద ఉన్న మోటారు పైపు ఊడిపోయి నీటిలో పడగా మృతుడు అట్టి మోటార్ పైపును బయటకు తీసే క్రమంలో మధ్యాహ్నం గం.లకు ప్రమాదవశాత్తు సంపు నీటిలో పడి ఈత రాక చనిపోయడని అతని మరణంలో ఎవ్వరిపై ఏలాంటి అనుమానం లేదు అని మృతుడి భార్య శ్రీమతి ఇరుగజీవి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

భక్తాంజనేయ ఆలయ నిర్మాణానికి విరాళం

బిజినేపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని స్వయంభువ నందనుడైన శ్రీ సిరిసం పదల శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం 2.23 లక్షల విరాళం అందించారు. పిఎసిఎస్ చైర్మన్ నాయినోళ్ల బాల్ రాజుగౌడ్ లక్ష వెయ్యి నూటపదహార్లు అందించారు. భక్తాంజనేయ స్వామి సేవలో తరించే పుణ్యం దొరకడం తమ అదృష్టంగా భావిస్తున్నామని చైర్మన్ బాలరాజు గౌడ్ అన్నారు. అదేవిధంగా ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం బాల్ రాజు గౌడ్ భవాని వైన్స్ సిండికేట్ తరపున మరో 116000 (ఒక లక్ష 16 వేల రూపాయలను) విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి, బాలస్వామి సైదులు, శేఖర్, బాల్ రెడ్డి, మహేష్, తదితరులు ఉన్నారు.

వనపర్తిలో 133గ్రాముల గంజాయి పట్టివేత

- ముగ్గురిని కోర్టులో హాజరుపర్చిన ఎస్సై జలంధర్ రెడ్డి

వనపర్తి క్రైమ్,ఫిబ్రవరి25 ప్రభాతవార్త:యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని వనపర్తి రూరల్ ఎస్ఐ జలంధర్‌రెడ్డి సూచించారు.ఆదివారం చేపట్టిన తనిఖీలలో భాగంగా గంజాయి తరలిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు.. జిల్లా కేంద్రానికి చెందిన పవన్‌కుమార్,కందని సాయిప్రకాష్,బాలు ముగ్గురు పల్సర్ బండి పై వెళ్తుండగా పోలీసులు ఆపి తనిఖీచేయగా వారి వద్ద 133గ్రాముల గంజాయి దొరికింది. గంజాయి తరలిస్తున్న ట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని కేసునమోదు కోర్టులో హాజరుపరిచామని తెలిపారు. వన పర్తిపరిధిలో గంజాయిఅమ్మినా లేక సేవిస్తున్న వారి వివరాలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

మూడు రోజులుగా మట్టి, బురదలోనే..

మొదటి పేజీ తరువాయి భాగం..

వివిధ ఏజెన్సీల ప్రతినిధులు వివరించారు. ఎస్.ఎల్బీ.సి సంఘటన స్థలంలో 40 నుండి 50 మీటర్ల మేర బురద నిండుకుందని తెలిపారు. ఈ దుర్ఘటనలో 42 మంది సురక్షితంగా బయటికి రాగా, 8 మంది లోపల చిక్కుకున్నారని వివరించారు. బురద నీటిని వెలికి తీయడానికి అన్ని ప్రయత్నాలను చేస్తున్నామని వివరించారు.

11.5కిలోమీటర్ వరకు చేరుకున్న బృందాలు

ఎడమకాలువ టన్నెల్ లో 11 కిలోమీటర్ల తర్వాత నీటితో కలిగివుందని, అయినప్పటికీ 11.5 కిలోమీటర్ల దూరం వరకు వివిధ ఏజెన్సీల రక్షణ బృందాలు వెళ్లగలిగాయని వివరించారు. 13.50 కిలోమీటర్ల వద్ద టన్నెల్ బోరింగ్ మిషన్ (టీ.బీ.ఎం) ఉందని, అక్కడికి వెళ్లే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నామని అన్నారు. ఇక్కడినుండి ఎయిర్ సప్లై పైప్ లైన్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైనదని అన్నారు. సొరంగంలో ఎంత దూరం వరకు బురద, నీరు ఉందనేది జీ.ఎస్.ఐ., ఎం.జీ.ఆర్.ఐ లు అధ్యయనం చేస్తున్నాయని వెల్లడించారు. చివరి 40 మీటర్లలో నీరు, బురద మట్టి తో ఉందని ఏవిధమైన రాళ్లు, ఇతర ఘన పదార్థాలు ఉన్నట్టు కనిపించడం లేదని స్పష్టం చేశారు. 15 అడుగుల ఎత్తులో, 200 మీటర్ల వరకు ఈ బురద ఉందని అన్నారు. ప్రస్తుతం టన్నెల్ లో 10 వేల ఘనపుటడుగుల (క్యూబిక్ మీటర్లు) బురద ఉందని ప్రాథమికంగా అంచనా వేశామని, ఈ బురదనీటిని బయటికి తీయడమే ప్రధాన సవాలుగా ఉందని పేర్కొన్నారు. కన్వేయర్ బెల్ట్ కు మరమ్మతులు జరుగుతున్నాయని, ఈ కన్వేయర్ బెల్ట్ కు బుధవారం సాయంత్రం లేదా రేపటి లోగా మరమ్మత్తులు పూర్తవుతాయని తెలిపారు. ఈ కన్వేయర్ బెల్ట్ ద్వారా గంటకు 800 టన్నుల ఘనపుటడుగుల బురదను బయటికి తీయ వచ్చన్నారు. వీటిని మరింత త్వరితగతిన వెలికి తీయడానికి అక్కడికి వెళ్లగలిగే జేసీపీ లను తీసుకు పోయేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. టన్నెల్ లో గంటకు 3600 నుండి 5000 లీటర్ల ఊట నీరు వస్తుందని తెలిపారు. లోపలినుండి నీటితోపాటు, బురదను కూడా బయటికి తీయడానికి ఒకే పైప్ లైన్ వినియోగించనున్నామని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణా శాఖ స్పెషల్ సి.ఎస్. అర్వింద్ కుమార్, శీశిదీదిలి సీఎండీ ముషరాఫ్ అలీ, స్పెషల్ ఆఫీసర్ ఈ. శ్రీధర్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఐజీ చౌహాన్, ఎల్‌అండ్‌టీ టన్నెల్ రంగ నిపుణులు క్రిస్ కూపర్, రాబిన్స్ కంపెనీ ప్రతినిధి గ్రేన్ మేకర్డ్, ఉత్తరాకండ్ లో ఇలాంటి దుర్గటనలో రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించిన నిపుణుల బృందం, జేపీ కి చెందిన పంకజ్ గౌర్, నేవీ కి చెందిన మరికోస్, ప్రసాద్, ఆర్మీ కల్నల్ వికాస్, కల్నల్ సురేష్, మోర్త్ డైరెక్టర్ అన్సు కల్కు, ఎన్‌హెచ్ఐడీసీఎల్, ఎన్‌డీఆర్ఎఫ్ కమాండెంట్ ప్రసన్న, అగ్నిమాపక శాఖ రీజినల్ ఫెయిర్ ఆఫీసర్ సుధాకర్ రావు, హైడ్రా కు చెందిన పాపయ్య,శీదిదిలి అధికారి సదానందం,, ఉత్తర కాశీ టన్నెల్ రెస్క్యూ ర్యాట్ మైనర్స్ గ్రూప్ ప్రతినిధి ఫిరోజ్ కురేషి, నవయుగ కు చెందిన రిజులివి కుమార్, ఇతర ఉన్నతాధికారుల బృందం హాజరయ్యారు.

ఇదీ జరిగింది..

ఎస్ఎల్‌బీసీ సొరంగం మొదటి ఇన్‌లెట్ నుంచి 13.93 కిలోమీటర్ల లోపల ఈనెల 22న శనివారం ఉదయం 8.30గంటలకు టన్నెల్ పైకప్పు కూలడంతో ప్రమాదం జరిగిన తెలిసిందే. ఆ ఘటనలో సుమారం 46 మంది ప్రాణాలతో బయటపడగా 8మంది టన్నెల్‌లోనే చిక్కుకున్నారు. వారిని రక్షించేందుకు ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, నేవీ, ఆర్మీ అధికారులు సిబ్బంది ఆధ్వర్యంలో మూడు రోజులుగా సహాయక చర్యలు నిరంతరంగా జరుగుతున్నాయి. ఆర్మీ మేజర్ బృందాలను సైతం టన్నెల్ వద్ద అందుబాటులో ఉంచారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. తవ్వకంలో రక్షణ గోడ నిర్మించకపోవడం, భద్రతా ప్రమాణాలు పాటించకపోడం ప్రమాదానికి ప్రధాన కారణంగా తోటి కార్మికులు చెబుతున్నారు.

ఇదీ జరుగుతున్నది..

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సుమారుగా నాలుగేండ్లుగా నీటి ఊటలు వస్తున్నా అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నట్లు తెలుస్తున్నది. సుమారు 400మీటర్ల లోతులో టన్నెల్ నిర్మాణ పనులు చేపట్టడంతో కూలిన చోట మట్టిని తీసే కొద్దీ మళ్లీ మట్టి కూలుతుందని సిబ్బంది చెబుతున్నారు. మట్టిని తొలగించే కొద్దీ మళ్లీ సొరంగంలోకి మట్టి పూడిపడుతుండడంతో రెస్క్యూ ఇబ్బందిగా మారింది.టన్నెల్‌లో గంటకు సుమారు 5వేల లీటర్ల నీటి ఊట రావడం తోడివేతకు మరింత ఇబ్బంది మారింది. టన్నెల్‌లో ప్రమాదం జరిగి మూడు రోజులు అవుతున్నా సిబ్బంది ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ భగవంతుడు పైనే భారం వేశామంటూ చెబుతున్నారు. శ్రీశైల మల్లికార్జునుడే తమ కుటుంబ సభ్యులను కాపాడాలని వేడుకుంటున్నారు.

ఎవరీ ర్యాట్ హోల్ మైనర్స్

ర్యాట్ హోల్ మైనర్స్ ఇది ఒక ప్రత్యేక రెస్క్యూ బృందం. గతంలో 2023లో ఉత్తరాఖండ్‌లో జరిగిన ప్రమాదంలో 17రోజులు శ్రమించినా ఫలితం దక్కకపోవడంతో ర్యాట్ హోల్ మైనర్స్ బృందాన్ని రంగంలోకి దింపారు. వారు కేవలం ఒక్కరోజుల్లో 41మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఇదే బృందంలో ఆరుగురిని ప్రస్తుతం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సహాయక చర్యల్లో ఉపయోగిస్తున్నారు. ఎలుకలు రంధ్రాలు చేసినట్లుగా తయారు చేసుకొని భూగర్భం నుంచి బొగ్గును బయటకు తీసే ప్రక్రియనే ర్యాట్ హోల్ మైనింగ్ అంటారు. ఈ రకమైన ప్రక్రియ మేఘాలయ వంటి రాష్ట్రాల్లో కొనసాగుతుంది. ఈ రకమైన పద్ధతిలో వేలాది మంది కార్మికులు పొట్టకూటి కోసం తమ జీవనోపాధి కోసం పనులు చేస్తున్నారు. గతంలో సుప్రీం కోర్టు ఇది సురక్షితమైన పద్ధతి కాదని ఈరకమైన పద్ధతిలో సిబ్బందిని ఉపయోగించరాదని వెలువరించింది. అయితే ప్రస్తుతం ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో వీరి అవసరం ఉండడంతో ప్రత్యేకంగా విమానంలో రప్పించారు.

సామాజిక తనిఖీలో గుర్తించిన అక్రమాలు రికవరీ పెనాల్టీలపై దృష్టి సారించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

చేపట్టి వారికి చెల్లించిన కూలీ డబ్బులు మొక్కల పెంపకం వాటి పురోగతిపై ఉపాధి హామీ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులను సద్వినియోగం చేసుకోవాలని, వాటిని సమర్థవంతంగా ఉపయోగించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. గ్రామ పంచాయతీలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మంజూరైన పనులకు సంబంధించి ఎస్టిమేషన్ విధానం, పనుల అమలు, చెల్లింపు వివరాలను సమీక్షించి అన్ని వివరాలు ఖచ్చితంగా ఉండాలని ఆదేశించారు. మండలంలో ఇప్పటి వరకు హరితహారం కింద నాటిన అవెన్యూ ప్లాంటేషన్ మొక్కల వివరాలు, వాటి నిర్వహణకు జరిగిన ఖర్చులను సమీక్షించారు. ఎన్ఆర్ఈజీఎస్ క్రింద అవసరమైన మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు. ఉపాధి హామీ నిధుల్లో 60 వ్యవసాయ అనుబంధ పనులకు కేటాయించాలన్నారు. మెజర్‌మెంట్ బుక్, మస్టర్ రోల్‌ను పరిశీలించి, అన్ని రిజిస్టర్లు స్పష్టంగా నిబంధనలకు అనుగుణంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ కింద చేపట్టిన అన్ని పనులను ఆన్లైన్‌లో నమోదు చేయడంతో పాటు, పనుల పురోగతికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు ఎంపీడీఓ కార్యాలయంలో వర్షపు నీటిని ఓడిసి పట్టి భూగర్భ జలాల పెంపుదల కోసం రూ.31 వేలతో నిర్మిస్తున్న ఇంకుడు గుంత పనులను పరిశీలించారు. పనుల నాణ్యతపై అధికారులతో చర్చిస్తూ ఇంకుడు గుంతల నిర్మాణంతో ఫలితం ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఎంపీడీఓ మహమ్మద్ అజార్ మొహియుద్దీన్, ఎర్రవల్లి మండల ఇంఛార్జి ఎంపీడీవో అబ్దుల్ సయ్యద్ ఖాన్, ఉపాధి హామీ ఏపీఓ శివ జ్యోతి, టీఏలు కృష్ణయ్య, లావణ్య, హుస్సేన్,ఉపాధి హామీ పథకం కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

చిన్నా రెడ్డిని విమర్శిస్తే పదవులు రావు

వలస వాదులతో పార్టీని నడిపితే భవిష్యత్తులో పార్టీకి మనుగడ ఉండదు

వనపర్తి క్రైమ్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : చిన్నారెడ్డి ని విమర్శిస్తే పదవులు రావని ప్రజల ఆశీస్సులు ఉంటేనే పదవులు వస్తాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న రోజు పీసీసీ రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఏ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించిన ఎక్కువ మొత్తంలో కార్యక్రమాలను నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి బలం చేకూర్చామని అన్నారు. పార్టీ కష్ట కాలంలో ఉన్న సమయంలో చిన్నారెడ్డి జోడోయాత్ర, వరంగల్ డిక్లరేషన్, గ్రామ కమిటీలు మండల కమిటీలు వేస్తూ నియోజకవర్గంలో ఒక్కొక్క ఇల్లు నాలుగు సార్లు తిరిగి పార్టీ కి క్యాడర్ ని నిలబెట్టి గెలుపు గ్రాఫ్ ను పెంచారని ఆ గ్రాఫ్ తోనే మేఘారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారని అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో గోపాల్ పేట్ మాజీ ఎంపీపీ ప్రభావతి చిన్నారెడ్డి పై అనుచిత వ్యాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. 2006 సంవత్సరంలో జరిగిన ఎంపిటిసి ఎన్నికల్లో మండల కేంద్రంలో గల 16 ఎంపీటీసీల్లో 8 కాంగ్రెస్ 8 టిడిపి పార్టీ గెలిచాయి. ఆ సమయంలో చిన్నారెడ్డి ప్రత్యేక చొరవ తో గోపాల్‌పేట్ ఎంపీపీ గా ప్రభావతి ని ఎంపీపీ చేశారని గుర్తు చేశారు. సత్య శిలా రెడ్డి సర్పంచ్ గా పోటీ చేసే సమయంలో ఆయనకు పోటీగా సుధాకర్ రెడ్డి పోటీ చేశారు. అప్పుడు సత్యశిలా రెడ్డి చిన్నారెడ్డి దగ్గరికి వచ్చి నేను ఎలాగైనా సర్పంచ్ గా గెలవాలే సహకరించండి అన్న అని ప్రాధేయపడితే సుధాకర్ రెడ్డి లోక్‌నాథ్ రెడ్డి కి దగ్గరి బంధువు కావడంతో చిన్నారెడ్డి లోక్ నాథ్ రెడ్డి తో మాట్లాడి సుధాకర్ రెడ్డి ని విత్ డ్రా చేయించారు. కాబట్టే ఆ రోజు సర్పంచిగా గెలిచారని గుర్తు చేశారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే సత్య శిలా రెడ్డి కుటుంబం ఆ పార్టీ లో చేరుతారని చిన్నారెడ్డి గురించి విమర్శించే స్థాయి కాదని హెచ్చరించారు. వనపర్తి లో కొందరు నాయకులు ఎవరి మెప్పు కోసం విమర్శిస్తున్నారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. ప్రభావతి కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో ఎక్కడికి వెళ్లారు. ఈ రోజు అధికారంలో ఉందని ఇక్కడ ఉన్నారు రేపు ఎక్కడ అధికారం ఉంటే అక్కడికి వెళ్తారని అన్నారు. చిన్నారెడ్డి ఒకే ఒక పార్టీ నమ్ముకొని బతుకుతున్నారని మీ తీరుగా ఖజానా ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లే రకం కాదని హెచ్చరించారు. నోరు ఉందని ఏది పడితే అది మాట్లాడటం పద్ధతి కాదని స్థాయి దాటి మాట్లాడితే సహించమని హెచ్చరించారు. రాజేశ్వర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ 22వ తేదీ నా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లో భాగంగా గోపాల్‌పేట్ మండల పోలికపహాడ్ లో మార్కెట్ యార్డ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసే సందర్భంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గోపాల్ పేట్ మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ నిర్మిస్తే అన్ని వసతులు ఉంటాయని సూచించారు. మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ నిర్మిస్తే మండల కేంద్రం అభివృద్ధి చెందుతుందని దాని కోసమే చిన్నారెడ్డి ప్రయత్నించారని దాని తప్పుగా చిత్రీకరిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని తప్పుడు రాతలు రాస్తూ తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గోపాల్ పేట్ మాజీ ఎంపీపీ ప్రభావతి చిన్నారెడ్డి ని కించపరుస్తూ మాట్లాడటం నచ్చలేదని చిన్నారెడ్డి కి క్షమాపణలు చెప్పాలని అన్నారు. ప్రభావతి చరిత్ర అందరికీ తెలుసని హైదరాబాదులో చేసిన తప్పుడు పనులకు ఊర్లో వచ్చి బతుకుతున్నారని అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి వలస వెళ్లేవారు. మీరా చిన్నారెడ్డి ని విమర్శించేది ఆయన పుట్టుకతో కాంగ్రెస్ వాది అలాంటి వ్యక్తి గురించి తప్పుగా మాట్లాడితే ఎవరు సహించమని హెచ్చరించారు. రేవల్లిలో క్రషర్ లో ప్రభుత్వం భూమిలో ఉన్న రాయిని వాడుకుంటూ లాభాలు గడిస్తున్నారని ఇప్పుడు అలాంటి పనులు సులభంగా ఉండటానికి కాంగ్రెస్ ప